పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)
MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS
Department of Municipal Administration & Urban Development, GoAP

నుండి
శ్రీయుత మిషన్ డైరెక్టర్,
మెప్మా, ఆంధ్రప్రదేశ్, గుంటూరు.

వరకు
శ్రీయుత పథక సంచాలకులు అందరికి
శ్రీయుత మున్సిపల్ కమీషనర్స్ అందరికి

లె. నెం. / చంద్రన్న భీమా /మెప్మా/2016-17/, తేదీ: 20.10.2016.

**విషయము :** మెప్మా - సామజిక భద్రతా విభాగము - రాష్ట్ర ప్రభుత్వము చేపట్టిన – ప్రజా సాధికార సర్వే – 2016 లో భాగముగా జులై 8వ తేది నుండి ఈరోజు వరకు సర్వే చేసిన వారిలో చంద్రన్న బీమా పథకము 2016-17 సం. నందు నమోదు చేసిన మరియు ఇంకను నమోదు చేయనటువంటి అర్హులైన అసంఘటిత రంగ కార్మికులు అక్టోబర్ 2వ తేది నుండి మరణించిన వారిని జిల్లా సమాఖ్య కాల్ సెంటర్ నందు రిజిస్ట్రేషన్ చేయించుట మరియు రాజీ లేని సూత్రాలు (Non Negotiable) పాటించుట మరియు జిల్లాలలో క్లెయిమ్స్ నమోదు చేయుట - గురించి.

**సూచిక :** 1. Lr.No..F/900/2015, dated 19.10.2016
2. G.O. Ms.No.36 of LET & F Department, dt: 17.06.2016
3. G.O. Ms.No.36 of LET & F Department, dt: 30.09.2016

&&&&&

పై సూచిక 1 యందు కమీషనర్, కార్మిక శాఖ, విజయవాడ వారు ప్రజా సాధికార సర్వే – 2016 లో భాగముగా జులై 8వ తేది నుండి ఈరోజు వరకు సర్వే చేసిన వారిలో చంద్రన్న బీమా పథకము 2016-17 సం. నందు నమోదు చేసిన మరియు ఇంకను నమోదు చేయనటువంటి అర్హులైన అసంఘటిత రంగ కార్మికులు అక్టోబర్ 2వ తేది నుండి మరణించిన వారిని జిల్లా సమాఖ్య కాల్ సెంటర్ నందు రిజిస్ట్రేషన్ చేయించవలసినదిగా ఆదేశించడమైనది.

మరియు క్లెయిమ్స్ సమర్దవంతముగా అమలుచేయుటకు 20,000 పాలసీలకు ఒక కొత్త బీమా మిత్రను నియమించి వారికి శిక్షణ ఇప్పించి చంద్రన్న బీమా పథకము నందు కాల్ సెంటర్ నందు రిజిస్ట్రేషన్ చేసినటువంటి క్లెయిమ్స్ ను 30 రోజుల లోపు పూర్తి పరిష్కారం నామిని బ్యాంకు ఖాతాలో జమచేయుటకు సామాజిక బాధ్రతా విబాగామునకు సంబంధించిన ఇన్సూరెన్స్ లోని రాజీ లేని సూత్రాలు (Non Negotiable's) తప్పక పాటించవలసినది గా మార్గ దర్శక సూత్రాలు తెలుపడమైనది.

<u>చంద్రన్న బీమా పథకము సామాజిక బాధ్రతా విబాగామునకు సంబంధించి ఇన్సూరెన్స్ లోని రాజీ లేని సూత్రాలు :-</u>

1. చనిపోయిన వెంటనే కాల్ సెంటర్ కు ఫోన్ వచ్చేవిదముగా స్వయం సహాయక సంఘాల / స్లమ్ లెవెల్ పెడరేసన్ వారు సభ్యులందరికి అవగాహన కలిగించాలి.
2. ఫోన్ అందిన వెంటనే 5 గంటల లోపు తక్షణ సహాయము అందించే ఏర్పాటు కాల్ సెంటర్ వారు చేయాలి.
3. కాల్ సెంటర్ కు 7 రోజులలోపు క్లెయిమ్ దరఖాస్తు అందచేయాలి.
4. మరణించన 15 రోజులలోపు నామిని పేరు మీద అకౌంట్ ఓపెన్ చేయాలి.
5. అందించిన క్లెయిమ్ దరఖాస్తు పరశీలించి అదే రోజు స్కాన్ చేసి అప్లోడు చేయాలి.

(త్రిప్పి చూడుము)

భీమా మిత్రాలందరు మునిసిపాలిటి లోడెత్ సర్టిఫికేట్ రాక పెండింగ్ ఉన్న వాటిని సంబందిత మున్సిపల్ కమీషనర్ వారితో సంప్రదించి సత్వరంగా డెత్ సర్టిఫికేట్ వచ్చే విదముగా చూడవలెను.

అలాగే మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్లకు మరియు ఇతర పురపాలక సంఘముల కమీషనర్లకు విజ్ఞప్తి చేయడము ఏమనగా చంద్రన్న బీమా పథకము 2016-17 సం. నందు అర్హులైన అసంఘటిత రంగ కార్మికులు అక్టోబర్ 2వ తేది నుండి మరణించిన వారి క్లైయిమ్స్ సమర్దవంతముగా అమలుచేయుటకు సహకరించావలిసినధిగా కోరుతూ డెత్ సర్టిఫికేట్ 4 రోజులలోపు ఇవ్వవలసినదిగా కోరడమైనది.

మిషన్ డైరెక్టర్
మెప్మా, 20.10.2

ఇందు నకలు శ్రీయుత ప్రిన్సిపల్ సెక్రెటరీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డేవలోప్మెంట్

ఇందు నకలు శ్రీయుత డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్

ఇందు నకలు శ్రీయుత ఓ.ఎస్.డి మినిస్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డేవలోప్మెంట్

ఇందు నకలు అన్ని మునిసిపలిటీలలోని పట్టణ సమాఖ్యలకు

ఇందు నకలు అన్ని మునిసిపలిటీలలోని టౌన్ ప్రాజెక్ట్ అధికారులకు / PRP లు మరియు కమ్యూనిటీ ఆర్గనైజర్స్ కు